రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి దారిది

రైతు బలం... దేశం బలం


తెలుగు రాష్ట్రాల రైతన్నల కోసం... రైతన్నల గొంతుక

- సంపుట : 01
- సంచిక : 01
- తేదీ : 03-07-2026 శుక్రవారం
- పేజీలు : 08


# ఆదిత్య

## వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకము | మార్కెట్ ధరలు

## జులై నెలలో సాగుకు ఉత్తమ పంటలు

- రాష్ట్రాల్లో జులై నెల వ్యవసాయానికి అత్యంత కీలకమైన సమయం. నైరుతి రుతుపవనాల రాకతో నేల సిద్ధమవుతోంది, విత్తనాలు య.



### ఖరీఫ్ సీజన్: ప్రధాన పంటలు

జులై నెలలో తెలుగు రాష్ట్రాల్లో వరి సాగు అత్యధికంగా చేపడతారు. అయితే, వరితో పాటు ఇతర పంటల సాగు కూడా రైతులకు మంచి లాభాలను అందిస్తుంది.

- **వరి :** జులైలో నాటు వేయడానికి అనుకూల సమయం.
- **మొక్కజొన్న :** వరికి ప్రత్యామ్నాయంగా, తక్కువ నీటి అవసరాలున్న నేలల్లో సాగు చేయడం వల్ల మంచి ఫలితాలు.
- **ప్రత్తి :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని నల్లరేగడి నేలల్లో ప్రధాన వాణిజ్య పంట. జులై ప్రారంభంలో విత్తడం పూర్తి చేస్తే మంచి దిగుబడి.
- **కంది :** ఇతర పంటలతో కలిపి అంతర పంటగా సాగు చేయడం ద్వారా అదనపు దిగుబడి.
- **పెసర :** స్వల్పకాలిక పంట. జులై ప్రారంభంలో వేయడానికి ఎంతో అనువుగా ఉంటుంది.



వరి | మొక్కజొన్న | ప్రత్తి | కంది | పెసర

> సరైన పంట ఎంపిక, సమయానికి సాగు, అధిక దిగుబడి! – అదే రైతు బాగు!

### నిపుణుల సూచనలు

- ✔ సమయానికి విత్తనం వేయాలి.
- ✔ కలుపు నియంత్రణ [illegible] ఏటాది.
- ✔ నాణ్యమైన విత్తన, తప్పక్కరాదు.
- ✔ నీటి యాజమాన్యం పాటించాలి.
- ✔ ఎరువుల [illegible]వాడాలి.

## మూడో విడత రైతు భరోసా నిధులు విడుదల



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరోసారి శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద మూడో విడత నిధులను విడుదల చేసింది.

**రూ.1,330 కోట్ల నిధుల విడుదల**

- 3 నుంచి 4 ఎకరాల భూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ.1,330 కోట్లను జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెల్లడించారు.
- ఈ విడతలో **6.39** లక్షల మంది రైతులు లబ్ధి పొందింది, ఇప్పటివరకు మొత్తం **61.35** లక్షల మంది రైతులకు రూ.**5,402.37** కోట్ల రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం అందించినట్లు మంత్రి తెలిపారు.

> వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, సాగు ఖర్చులను తగ్గించడం, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే రైతు భరోసా పథకంర్తి ప్రధాన ఉద్దేశం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నాం.
>
> – తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ మంత్రి

## మామిడి చెట్లను నరికేస్తున్న రైతులు



**పుత్తూరు :** ఏటా నష్టాలను మిగుల్చుతున్న మామిడి సాగు పట్ల రైతులు విరక్తి చెందుతున్నారు. పూత దశ నుంచి పంట దిగుబడి, విక్రయం వరకు ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కోవడంతో పాటు యాజమాన్య ఖర్చులు తడిసి మోపెడవుతుండడం, మంచి దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో నిరుత్సాహానికి లోనై మామిడి చెట్లను నరికేసి ఇతర పంటల సాగుకు సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో, అధిక దిగుబడి ఇచ్చే ఆరుతడి పంట, పామాయిల్ వైపు మొగ్గు చూపుతున్నారు.

### పామాయిల్ సాగు ప్రయోజనాలు

- ✔ ప్రభుత్వం నుంచి ఉచిత మొక్కల పంపిణీ
- ✔ సాగు ఖర్చులు, మార్కెటింగ్ సౌకర్యం
- ✔ ఎటువంటి తెగుళ్ల పోకవు
- ✔ మందుల పిచికారి అవసరం లేదు
- ✔ జంతువులు, పక్షుల నుంచి రక్షణ
- ✔ మొక్క నాటిన ఐదేళ్ల లోపే కాపు



ఎకరాకు రూ.50,000 నుంచి లక్ష వరకు ఆదాయం